క్లుప్తంగా

సైనిక్ స్కూల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



ఖానాపురం : మండలంలోని సైనిక్ స్కూల్‌లో పని చేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులు, సిబ్బందికి ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు. స్కూల్‌ను శుభ్రంగా ఉంచడం, ప్రతిరోజూ ఉదయమే విధులకు హాజరు కావడం, విద్యార్థులు భోజనం అందించడం, సెలవులు లేకుండానే విధుల నిర్వహణ, తదితరాలను ఉటంకించారు. చిత్తశుద్ధితో పని చేసే ఉద్యోగులు, సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు.

వైద్యశిబిరం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలోని వృద్ధుల ఆనంద ఆశ్రమంలో మెడికేర్ హాస్పిటల్, వరంగల్ ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 60 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రాంకుమార్‌రెడ్డి, మురళి, రాజిరెడ్డి, దీపక్‌రెడ్డి, అభిలాష్, రాకేశ్, హరీశ్, ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టీ సభ్యుడు డాక్టర్ సమ్మన్న పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

గీసుకొండ : మండలంలోని కొమ్మాల అంగడి సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం వివరాలు వెల్లడించారు. పేకాడుతున్న ఎనిమిది మంది నుంచి రూ.30 వేల 780 నగదుతోపాటు పేక ముక్కలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేశామన్నారు.

'బీసీ పవర్' అధ్యక్షుడిగా కృష్ణ కిశోర్ నియామకం



నర్సంపేట : బీసీ పవర్ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడిగా బలభద్ర కృష్ణ కిశోర్‌ను నియమించారు. పట్టణంలోని రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ మాట్లాడారు. పరకాల నియోజకవర్గ అధ్యక్షుడిగా బలభద్ర కృష్ణ కిశోర్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. గ్రామాల్లో బీసీ పవర్ కమిటీలు ఏర్పాటు చేసి బీసీల రాజకీయ రిజర్వేషన్ కోసం పోరాటాలు నిర్మించాలని చెప్పారు. కార్యక్రమంలో బీసీ పవర్ నియోజకవర్గ కార్యదర్శి బాల్నె సుభాశ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు వరంగంటి కవిత, నియోజకవర్గ అధ్యక్షురాలు గాదం స్వప్న యాదవ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజుగౌడ్, నాయకులు ఐలోని శ్రీనివాస్, అంకాల సాగర్, గట్టు నాగరాజు, బీసీ పవర్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు మోటం కన్ని, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్మ శ్రీకాంత్, పొనగంటి రాజు, బల్ల శివ, ప్రేమకృష్ణ, రామగిరి మాధవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సీతక్క రాక



పర్వతగిరి : నేడు (గురువారం) మండలానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా చౌటపల్లిలో అభివృద్ధి పనుల ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్‌రావు, శ్రీనివాస్ మాట్లాడారు. మంత్రి సీతక్క మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్, వైస్ చైర్మన్ మధుసూదన్‌రావు, డైరెక్టర్లు గోపాల్‌రావు, రంగయ్య, తూమాటి శ్రీనివాస్, సుధీర్‌రావు, భిక్షపతి, చాంప్లా, తదితరులు పాల్గొన్నారు.

చెరువును కాపాడాలి

రాయపర్తి : మండల కేంద్రంలోని మంచినీళ్ల చెరువును కాలుష్యం నుంచి కాపాడాలని రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణ పౌల్ట్రీ హ్యాచరీస్ ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు. సత్యనారాయణ పౌల్ట్రీ హ్యాచరీస్ నుంచి వస్తున్న వ్యర్థాలు చెరువులో కలుస్తుండడంతో నీరు కలుషితం అవుతోందని చెప్పారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన క్రమంలో అధికారులు విచారణ చేపట్టనుండగా హ్యాచరీస్ యాజమాన్యం అధికారులను పక్కదోవ పట్టించేలా తాత్కాలికంగా పనులు చేపట్టడం దుర్మార్గమన్నారు. చెరువును కాపాడే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.



నర్సంపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఖానాపురంలో..

ఒక్కేసి పువ్వేసి చందమామ..

'ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాము లాయె చందమామ..' అంటూ మహిళలు బతుకమ్మలతో ఆడిపాడారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, పర్వతగిరి, సంగెం, గీసుకొండ, తదితర మండలాల్లో బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించారు. సాయంత్రం బతుకమ్మలతో ఆలయాల్లో, ప్రధాన కూడళ్లలో బతుకమ్మ ఆడిపాడారు.

-సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట రూరల్: బతుకమ్మలతో మహిళలు



వర్ధన్నపేట:సీతారామచంద్రస్వామి ఆలయంలో..



రాయపర్తి : రామాలయంలో..



దుగ్గొండిలో..



బతుకమ్మతో తల్లి, కూతురు



పర్వతగిరి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సంగెం : ఎల్గూర్‌రంగంపేటలో..



నల్లబెల్లిలో..



నెక్కొండ : బతుకమ్మ వేడుకల్లో మహిళలు



గీసుకొండ : మచ్చాపూర్‌లో..



చెన్నారావుపేట : పాత మగ్దుంపురంలో..

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం



ఖానాపురం : కార్మికులను సన్మానిస్తున్న అధికారులు



చెన్నారావుపేటలో..



దుగ్గొండి : రేకంపల్లిలో..

ఖానాపురం : గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు కోరారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు మాట్లాడారు. గ్రామాల్లో ఈజీఎస్ ద్వారా పేదలకు అధిక సంఖ్యలో పనులు కల్పించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని తెలిపారు. తొలుత పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుప్రజ, మాజీ వార్డు మెంబర్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీఓ శ్రీవాణి మాట్లాడారు. ఈజీఎస్ కింద పనులు గుర్తించాలని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

ఖాదర్‌పేటలో వాడీవేడీ గా..

సభ వాడీవేడీగా సాగింది. పలు సంఘాల ఆధ్వర్యంలో చందాలు వసూలు చేసి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి వీరన్న సమన్వయం చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీఓ శ్రీధర్ రాజు, పాపయ్యపేట స్పెషల్ ఆఫీసర్ మంగీలాల్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించారు. అధికారులు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లెక్కల అరుంధతి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని చెప్పారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణ, ఏఎన్‌ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సభలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ శంకర్‌నాయక్ మాట్లాడారు. అనంతరం కారోబార్ మేడిశెట్టి కరుణాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఈసీ రాజు ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను శిక్షించాలి

వర్ధన్నపేట : వరంగల్ నగర శివారులోని బొల్లికుంట వాగ్దేవి కళాశాల బీఫార్మసీ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆర్‌ఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఈరెల్లి శ్రీనివాస్, మరుపట్ల అంజయ్య, వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఓ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఓయో రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డట్లు తెలిపారు. కొంత కాలంగా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్‌లో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం

● నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

ఖానాపురం : శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పరేడ్, సిబ్బంది కిట్లు, పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పోలీసులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలన్నారు. గ్రామాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని తేటతెల్లం చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులకు కౌన్సెలింగ్ చేయాలని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సాయిరమణ, ఎస్సై రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సేవలు



చీరలు పంపిణీ చేస్తున్న సురేందర్, తదితరులు

రాయపర్తి : ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా పేదలకు సేవలు అందిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్ రాథోడ్ తెలిపారు. మండలంలోని రాయపర్తి, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, గట్టికల్, జయరాంతండా, జగన్నాథపల్లి, మహబూబ్‌నగర్‌ల్లో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు సురేందర్ ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు అండగా ఉండేలా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. తొలుత ఫౌండేషన్ ప్రతినిధులకు మహిళలు కోలాటం ఆడుతూ బొట్టుపెట్టి స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, మధుకర్‌రెడ్డి, వల్లాల సుధాకర్, సతీశ్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, ప్రవీణ్, కుక్కల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, సరుకుల అందజేత

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన దురిశెట్టి సంపత్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బియ్యం, నూనె, ఇతర సరుకులు అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సురేందర్ నాయక్ రాథోడ్, లేతాకుల రంగారెడ్డి, సతీశ్‌రెడ్డి, వల్లాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో పార్టీ బలోపేతం

నర్సంపేట : సభ్యత్వ నమోదుతో బీజేపీని మరింత బలోపేతం చేయాలని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ కోరారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్‌తో కలిసి పట్టణంలోని 13వ డివిజన్‌లో బూత్ కమిటీ అధ్యక్షులు బుధవారం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీతారాంనాయక్ పాల్గొని మాట్లాడారు. బూత్ కమిటీల అధ్యక్షులు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ రమేశ్, బూత్ కమిటీ అధ్యక్షుడు రమేశ్ పాండే, పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్‌సింగ్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలి

నల్లబెల్లి : ఈనెల 6న నర్సంపేటలోని సిటిజన్స్ క్లబ్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన పలువురు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయి తీవ్ర వెనుకబాటుతనానికి గురయ్యారని తెలిపారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పెన్షన్ ఇస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షుడు షేక్ జావేద్, ఉద్యమకారులు గుంటి రామచందర్, సాంబరాతి మల్లేశం, సోల్తి సాయికుమార్, వేముల రాజు, పరికి కొర్నేల్, ఆకుల సాంబరావు, మామిండ్ల పెద్ద ఐలయ్య, ఎన్నమల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గం ఆచరణీయం

సాక్షి నెట్‌వర్క్ : మహాత్మాగాంధీ చూపిన మార్గం అన్ని వర్గాల ప్రజలకూ ఆచరణీయమని వక్తలు కొనియాడారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం, పర్వతగిరి, దుగ్గొండి, రాయపర్తి, సంగెం, గీసుకొండ, తదితర మండలాల్లో మహాత్మగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మహాత్ముడి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడు సాగించి శాంతియుత పోరాటాన్ని కొనియాడారు.



నర్సంపేట : మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రజని, కమిషనర్ జోనా



పర్వతగిరి : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది



వర్ధన్నపేట : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



నెక్కొండ:నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దుగ్గొండి : గిర్నిబావిలో..



నర్సంపేట రూరల్ : బాలాజీ టెక్నో స్కూల్‌లో..



సంగెం : తహసీల్దార్ కార్యాలయంలో..



రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నల్లబెల్లి : నివాళులర్పిస్తున్న తహసీల్దార్ కృష్ణ



ఖానాపురం : పీహెచ్‌సీలో..



చెన్నారావుపేట : కాంగ్రెస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



గీసుకొండ : గాంధీ విగ్రహం వద్ద..

ఉత్సవానికి నోచుకోక..

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహం ఈసారి జయంతి ఉత్సవాలకు నోచుకోక బోసిపోయింది. గ్రామ ప్రధాన కూడలిలోని గాంధీ విగ్రహాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులెవరూ పట్టించుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విగ్రహం వద్ద అనేక ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఈసారి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. నాచినపల్లిలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. పలువురు బహిరంగంగానే విమర్శించడం కనిపిస్తోంది.



బోసిపోతున్న విగ్రహం